## హాస్టల్ సంక్షేమ అధికారిణి జ్ఞానమ్మకు ఘన సన్మానం



గుంతకల్, మార్చి 13 (అనంత ప్రభ )
గుంతకల్ పట్టణంలోని బాలికల హాస్టల్‌లో సేవలు అందిస్తున్న సంక్షేమ అధికారిణి మోపురిశెట్టి జ్ఞానమ్మకు జనవిజ్ఞాన వేదిక స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. శుక్రవారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు ధరణి యాదవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వార్డెన్ జ్ఞానమ్మ బాలికలను కంటికి రెప్పలా చూసుకుంటూ వారి విద్యా అభివృద్ధి మరియు వ్యక్తిత్వ వికాసానికి నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించారు. హాస్టల్‌లో బాలికలకు క్రమశిక్షణతో పాటు మంచి బోధన అందిస్తూ వారికి ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు.

బాలికల సంక్షేమం కోసం ఆమె చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడుతూ పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సిబ్బంది, బాలికలు మరియు జనవిజ్ఞాన వేదిక సభ్యులు పాల్గొన్నారు.

## ప్రసూన గ్యాస్ట్రో పీడియాట్రిక్ కేర్ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే పార్థసారధి




ఆదోని , మార్చి 13 (అనంత ప్రభ )
ఆదోని పట్టణంలోని ఎస్కేడీ కాలనీ జీరో రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రసూన గ్యాస్ట్రో డ పీడియాట్రిక్ కేర్ ఆసుపత్రిని శుక్రవారం ఎమ్మెల్యే పార్థసారథి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆసుపత్రిలో గ్యాస్ట్రో నిపుణురాలు డాక్టర్ సి. హెచ్. ప్రసూన, శిశు వైద్య నిపుణుడు డాక్టర్ పి. హరిహరన్ యూకే ఆధ్వర్యంలో 24 గంటలపాటు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరింది.

గ్యాస్ట్రోఎంటరాలజిస్టు డాక్టర్ సి. హెచ్. ప్రసూన మాట్లాడుతూ అన్నవాహిక, కడుపు, చిన్నప్రేగు, పెద్దప్రేగు, పురీషనాళం, క్లోమం, పిత్తాశయం, పిత్తవాహికలు మరియు కాలేయంతో సంబంధం ఉన్న జీర్ణవ్యవస్థ రుగ్మతలను నిర్ధారించి ఆధునిక పద్ధతుల్లో చికిత్స అందించనున్నట్లు తెలిపారు. పెడియాట్రిక్ నిపుణుడు డాక్టర్ పి. హరిహరన్ మాట్లాడుతూ పురిటి పిల్లలు మరియు చిన్నపిల్లలకు సంబంధించిన అనేక ఆరోగ్య సమస్యలకు ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. బరువు తక్కువగా పుట్టిన శిశువులు, ఉమ్మనీరు మింగిన కేసులు, వాంతులు, విరోచనాలు, నిమోనియా, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికున్ గున్యా, మూర్ఛ వ్యాధి వంటి సమస్యలకు ప్రత్యేక చికిత్స అందిస్తామని చెప్పారు.

## భయాందోళనలు అవసరం లేదు... గ్యాస్ అందుబాటులో ఉంటుంది: సందీప్ రెడ్డి




ఆదోని , మార్చి 13 (అనంత ప్రభ )
ఆదోని పట్టణంలో భారత్ గ్యాస్ సిలిండర్లు దొరకవనే అపోహలతో చాలా మంది ముందుగానే సిలిండర్లు బుక్ చేసుకుంటున్నారని, అయితే ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని సందీప్ రెడ్డి తెలిపారు.

ఆదోని ప్రాంతంలో గ్యాస్ సరఫరా సక్రమంగా కొనసాగుతోందని, ఎక్కడా గ్యాస్ కొరత లేదని ఆయన స్పష్టం చేశారు. అపోహలను నమ్మి అవసరం లేకుండా ముందుగానే బుకింగ్‌లు చేసుకోవద్దని, ప్రజలకు అవసరమైన సమయంలో గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉంటాయని భరోసా ఇచ్చారు.

ప్రజలు ప్రశాంతంగా ఉండాలని, గ్యాస్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని సందీప్ రెడ్డి పేర్కొన్నారు.

## బాల్య వివాహాల రహిత జిల్లాగా శ్రీ సత్య సాయి జిల్లాని తీర్చిదిద్దుదాం సువర్ణ ఆర్డీవో పుట్టపర్తి





పుట్టపర్తి, మార్చి 13 (అనంత ప్రభ)
స్థానిక పుట్టపర్తి ఎంపీడీవో కార్యాలయం నందు మహిళాభివృద్ధి మరియు సంక్షేమ శాఖలో అంతర్భాగమైన జిల్లా పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఒక్కరోజు బాల్య వివాహాల నిరోధక చట్టం మరియు వాటి నియమ నిబంధనలు మరియు జీవోస్ 31 మరియు 39 పైన పంచాయతీ కార్యదర్శులకు వార్డ్ అడ్మిన్ కార్యదర్శులకు మరియు మహిళా పోలీసులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సువర్ణ ఆర్డిఓ వారు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ఆర్డీవో పుట్టపర్తి వారు మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం గ్రామస్థాయిలో ఉన్నటువంటి పంచాయతీ దర్శిలు విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ మరియు మహిళా పోలీసులు యు వార్డు స్థాయిలో వార్డ్ అడ్మిన్ సెక్రెటరీ బాల్యవివాహాల నిరోధక అధికారులుగా ముఖ్య భూమిక పోషించాల్సి ఉంటుంది అంతేకాకుండా బాల్యవివాహాలు జరుగుతాయన్న సమాచారం మీకు అందిన వెంటనే సంబంధిత తల్లిదండ్రుల నుంచి ఆ గ్రామంలో ఉన్న పురోహితులు పాస్టరు లేదా కాజీస్ వారితోను గ్రామ సర్పంచ్ తోనూ ఒక బాండ్ పైన బాల్య వివాహము మా గ్రామం నందు చేయము నిర్వహించమంటూ సంతకాలు తీసుకోవాల్సి ఉంటుంది ఈ కార్యక్రమాన్ని గౌరవ కలెక్టర్ గారు గత నెలలో బాల్ వివాహం మేము చేయమంటూ తల్లిదండ్రులతోనూ మత పెద్దలను తో కూడా తీసుకోవడం జరిగినది అంతేకాకుండా గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు మహిళా పోలీసులు గ్రామ రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి బాలవివాహాల పైన చర్చించాలి నిర్ణయాలు తీసుకోబడాలి మరియు బాల్యవివాహరహిత గ్రామముగా తీర్చిదిద్దాలని తీర్మానం చేయాలని తెలిపారు ఈ సందర్భంగా శ్రీ మహేష్ డిసిపిఓ గారు మాట్లాడుతూ మన జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా నమోదవుతున్న సంఖ్య ఎక్కువగానే ఉన్నది అందులో భాగంగానే గౌరవ కలెక్టర్ గారి సూచనలు మేరకు విస్తృతంగా పాఠశాల నందు గ్రామ స్థాయి నందు మరియు వార్డు నందు విరివిగా బాల్య వివాహాల నిరోధక చట్టం పైన బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే అనర్థాల పైన కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది బాల్య వివాహ ముక్తభారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాల నందు మరియు దేవాలయాలు చర్చిలు మసీదుల నందు కూడా బాలివాహానికి వ్యతిరేకంగా ఫ్లెక్సీలు చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డిసిపిఓ శ్రీ మహేష్ డిప్యూటీ ఎంపీడీవో పుట్టపర్తి వారు మెడికల్ ఆఫీసర్ ఆయుష్ భారత్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు శ్రీ మురళీధర్ శ్రీమతి నాగలక్ష్మి డిసిపియు సిబ్బంది ఆనంద్ శివలత వనజాక్షి జగదీష్ శిశు గృహ మేనేజర్ సునీత పంచాయతీ కార్యదర్శులు వార్డ్ అడ్మిన్ కార్యదర్శులు మరియు మహిళా పోలీసులు పాల్గొన్నారు

## నారాయణ పాఠశాలలో ఎల్‌కేజీ, నర్సరీ విద్యార్థుల నైపుణ్య ప్రదర్శన



ఆదోని , మార్చి 13 (అనంత ప్రభ )
ఆదోని నారాయణ పాఠశాలలో ఎల్‌కేజీ మరియు నర్సరీ విద్యార్థుల నైపుణ్య ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజీఎం రమేష్ కుమార్, ఉన్నత పాఠశాల ఆర్ఎండ్‌డీ హెడ్ నరేష్, ఆదోని నారాయణ కళాశాల డీన్ వెంకటేష్ హాజరయ్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి లక్ష్మి రెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ూాజ) అనేది విద్యార్థి తన తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ముందు తన చదువు, ప్రగతి, సాధనలను స్వయంగా వివరించే సమావేశమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో బాధ్యతా భావం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ రోజు తో ఎస్ఎల్‌సీ కార్యక్రమం మూడవ రోజుకు చేరిందని చెప్పారు.

ఏజీఎం రమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి తన క్లాస్‌వర్క్, ప్రాజెక్టులు మరియు అభ్యాస ప్రక్రియను స్వయంగా ప్రదర్శించడం ద్వారా తాను నేర్చుకున్న విషయాలను స్పష్టంగా వివరించగలడని అన్నారు. ఈ విధానం ద్వారా అభ్యాసంలో బాధ్యత, స్వీయ మూల్యాంకనం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెరుగుతాయని తెలిపారు.

ఆర్ఎండ్‌డీ హెడ్ నరేష్ మాట్లాడుతూ సాధారణంగా జరిగే పేరెంట్–టీచర్ మీటింగ్ (ాువీ)లో ఉపాధ్యాయులు మాట్లాడతారని, కానీ ఎస్ఎల్‌సీ కార్యక్రమంలో విద్యార్థి తన ప్రగతిని తానే వివరించుకుంటాడని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో వారి ఆసక్తులపై చర్చించి ఒక నిర్దిష్ట సబ్జెక్టును కేటాయిస్తారని, ఆ తర్వాత విద్యార్థులు యూనిట్‌లో నేర్చుకున్న భావనలను తీసుకొని తల్లిదండ్రులకు తమ అవగాహనను వివరించుతారని చెప్పారు. కళాశాల డీన్ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రెజెంటేషన్లు సృజనాత్మకంగా నిర్వహించబడుతున్నాయని తెలిపారు. చార్టులు, పీపీటీలు, గేమ్ ఆధారిత విధానాలు, పజిల్‌లు, రోల్ ప్లేలు వంటి పద్ధతులతో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు అభ్యాసంపై ఆసక్తి మరింత పెరుగుతుందని అన్నారు

## మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దతుమ్మలలో వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఆదోని, మార్చి 12 (అనంత ప్రభ)
ఆదోని మండలం పెద్దతుమ్మల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ విషయాన్ని వైసీపీ నాయకుడు డి. సూర్పరాజ్ తెలిపారు.

మార్చి 12న నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలపరచాలని డి. సూర్పరాజ్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉచ్చప్ప సర్పంచ్, ఉప సర్పంచ్ తిక్కయ్య, ఎంపీటీసీ శివరాజ్, కె. రామాంజినేయులు, ఎం. నూరి, బి. జిలాని, యువజన నాయకులు డి. కేశవరెడ్డి, కె. హనుమంతు రెడ్డి, పి. మోహన్, డి. రవికుమార్ డి గోవిందు మరియు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ : కర్నూలు ఇన్‌చార్జి ఆది గుడిసె కృష్ణమ్మ



ఆదోని , మార్చి 13 (అనంత ప్రభ )
రోజు (మార్చి 13, 2026) రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అన్నదాత సుఖీభవ -- పీఎం కిసాన్ పథకం కింద మూడో విడత నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదోని మండలం మిరపాపురం గ్రామానికి చెందిన కర్నూలు ఇన్‌చార్జి ఆది గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ---

రాష్ట్రంలో సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి, అటవీ భూమి సాగు చేసే కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ₹14,000, కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా ₹6,000 కలిపి ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి మొత్తం ₹20,000 ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు మూడో విడత కింద 46,85,838 మంది రైతు కుటుంబాలకు ₹2,675.97 కోట్ల నిధులు వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు విడుదలైన నిధులను పరిశీలిస్తే ఆగస్టు 2న మొదటి విడతగా ₹3,174.43 కోట్లు, నవంబర్ 19న రెండో విడతగా ₹3,135.01 కోట్లు విడుదల చేసినట్లు వివరించారు. ఈ రెండు విడతల్లో కలిపి ₹6,309.44 కోట్లు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమ అయ్యాయని తెలిపారు.

రాష్ట్ర స్థాయిలో ఈ పథకం ద్వారా సుమారు 46,80,000 మంది రైతులు లబ్ధి పొందుతుండగా మొత్తం ₹2,008 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు చెప్పారు.

కర్నూలు జిల్లాలో మొత్తం 2,72,757 మంది రైతులు లబ్ధి పొందుతుండగా వారికి ₹154.94 కోట్ల నిధులు అందుతున్నాయని పేర్కొన్నారు. అలాగే ఆదోని నియోజకవర్గం పరిధిలో 1,872 మంది రైతులు లబ్ధి పొందుతుండగా వారికి ₹10.38 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

రైతు దేశానికి వెన్నెముక అని చెప్పడమే కాకుండా రైతు చేతిలో నేరుగా డబ్బు చేరే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని తెలిపారు. రైతు బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని, రాష్ట్ర అభివృద్ధి వేగవంతం అవుతుందని చెప్పారు.

చివరగా జిల్లాలోని అన్ని రైతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, నీలకంఠ విజయ్ కృష్ణ ఎమ్మార్వో మరియు సబ్ కలెక్టర్ విజయ్ కృష్ణ గ్రామ సర్పంచ్ ప్రహ్లాద్. నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## బైచిగేరి గ్రామంలో ఘనంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమం



ఆదోని , మార్చి 13 (అనంత ప్రభ )
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు, ఆదోని నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కొంక మీనాక్షి నాయుడు ఆదేశాల ప్రకారం బైచిగేరి గ్రామంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ రైతన్నల యోగక్షేమాలను అడిగి తెలుసుకొని, రైతు పక్షపాతంగా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను వివరించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉంటేనే అందరం సంతోషంగా, సుభిక్షంగా ఉంటామని తెలిపారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సాగుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం అన్నదాత సుఖీభవ నిధులను విడతల వారీగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రెండు విడతల్లో సుమారు రూ. 6,309 కోట్లు జమ చేసినట్లు తెలిపారు.

ఇప్పుడు మూడో విడత నిధులను ప్రధానమంత్రి రైతు సమ్మాన్ నిధి పథకంతో కలిపి ప్రతి రైతు ఖాతాలో రూ. 6,000 జమ చేస్తున్నామని వెల్లడించారు. అన్నదాత సుఖీభవ పథకం రైతులకు వ్యవసాయ పెట్టుబడికి ఎంతో దోహదం చేస్తోందన్నారు.

ప్రధానమంత్రి రైతు సమ్మాన్ నిధి పథకం కింద ఏడాదికి రూ. 6,000 అందుతుండగా, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ. 14,000 అందించి మొత్తం ఏడాదికి రూ. 20,000 రైతులకు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి మొదటి విడత రూ. 5,000, రెండవ విడత రూ. 5,000, మూడవ విడత రూ. 4,000గా చెల్లిస్తారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం అందించే రూ. 6,000 కూడా మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో జమ అవుతుందని చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46,85,838 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను సబ్సిడీ ధరలపై ఎలాంటి కొరత లేకుండా అందిస్తున్నామని తెలిపారు. కేంద్రంతో సమన్వయం చేసుకుని ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే రాయితీలపై వ్యవసాయ పరికరాలు అందిస్తూ సాగు రంగంలో సాంకేతికతను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రంగస్వామి నాయుడు, జిందగీ శంకర్, రంగన్న, మండల అధ్యక్షుడు శివప్ప, పట్టణ అధ్యక్షుడు తిమ్మప్ప, విరుపాక్షి, మాజీ కౌన్సిలర్ అంజి, గిడ్డయ్య, జేసీ బంగారయ్య, బసన్న, గ్రామ నాయకులు ధన సింగ్, సదిష్, భగవాన్ సింగ్, హనుమాన్ సింగ్, వీర సింగ్, ఆంజనేయులు, చిన్న, రామన్న తదితర నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.